

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ ఖతమే

- మళ్లీ పాత కథే అవుతుంది
- రాత్రి పూట టార్చిలైట్లు పట్టుకొని బాయికాడికి పోయే రోజులొస్తయి
- పనిచేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలి
- మంత్రి కొప్పుల ఈశ్వర్
- పలు గ్రామాల్లో ప్రజాశీర్వాద యాత్ర

ధర్మపురి/ధర్మపురి రూరల్, అక్టోబర్28: 'పుసికిపోయి పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తిరా.. కరెంటు ఖతమే. మళ్లీ పాత కథే అవుతుంది. రాత్రి పూట టార్చిలైట్లు పట్టుకొని బాయికాడికి పోయే రోజులొస్తయని' మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలకు సూచించారు. శనివారం ధర్మపురి మండలం బుద్దేశ్‌పల్లి, నర్సయ్యపల్లి, తుమ్మెనాల గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో నిర్వహించగా, ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కులసంఘాల నాయకులతో మంత్రి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీల కట్టు కథలు నమ్మవద్దని, పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలని కోరారు. కరెంట్‌కు, కాంగ్రెస్‌కు విడదీయరాని బంధం ఉందన్నారు. కానీ ఆ కరెంటును ప్రజా అవసరాలకు సరిపడేలా ఎలా అందించాలన్న విషయంలో ఎలాంటి ఆలోచన చేయలేదని, కరెంటుతో ప్రజలను ఎలా కష్టపెట్టవచ్చునే విషయంలో మాత్రం ప్రయోగాలు చేసిందని ఎద్దేవా చేశారు. ఎక్కడ ఆ పార్టీ అధికారంలోకి వచ్చినా, అక్కడ విద్యుత్ వ్యవస్థను దెబ్బతీయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. కాంగ్రెస్, బీజేపీలది అధికార యావ అయితే, బీఆర్‌ఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజల జీనవప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశామన్నారు. బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారనీ, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కారుగుర్తు పై ఓటు వేసేందుకు రెడీగా ఉన్నారని, ఇందుకు ప్రజా ఆశీర్వాద యాత్రనే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ బత్తిని అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, మండల ఆర్బీఎస్ కన్వీనర్ సౌళ్ల భీమయ్య, పీఏసీఎస్ చైర్మన్ సౌళ్ల నరేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్ ఉన్నారు.


బుద్దేశ్‌పల్లిలో మంత్రికి స్వాగతం పలుకుతున్న నాయకులు

# కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


వెల్గటూర్: ఉండేడలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న పార్టీ బీసీ సెల్ మండల అద్యక్షులు తిరుపతి.

వెల్గటూర్, అక్టోబర్ 28 : ధర్మపురి బీఆర్‌ఎస్ అభ్యర్థి , మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి మూడో సారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు చింతల తిరుపతి పిలుపునిచ్చారు. శనివారం ఎండపల్లి మండలం ఉండేడలో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై మాట్లాడారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం మంలాధ్యక్షుడు ఆవుల తిరుపతి యాదవ్, గ్రామాధ్యక్షుడు డందం తిరుపతి, నాయకులు పోతు కాంతయ్య, పోతు ప్రభాకర్, గంధం రవి, లక్ష్మణ్, రవి, నితిన్, సందీప్, రాజు ఉన్నారు.

### అండగా నిలిచే కొప్పులనే గెలిపిద్దాం

ధర్మపురి,అక్టోబర్28: అన్నా అని పిలువగానే నేనున్నా అంటూ అండగా నిలచే ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌నే గెలిపిద్దామని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు ధర్మపురిలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ఇందరిమ్మ, గిరుకల, దుర్గా కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. 'బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో–కేసీఆర్ బాటలో ఇంటింటికీ ఈశ్వరన్న' పేరుతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ అందించి గోడలకు అంటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డు ఉన్న 93లక్షల కుటుంబాలకు రూ.5లక్షల కేసీఆర్ బీమా, తెల్లరేషన్ కార్డుపై సన్నబియ్యం, రూ.16వేల రైతు బంధు, రూ.15లక్షల ఆరోగ్య బీమా, మహిళలకు రూ.3వేల సౌభాగ్యలక్ష్మి, రూ.400కే గ్యాస్ సిలిండర్ లాంటి ప్రజా రంజక పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే అమలు చేస్తుందన్నారు. మంత్రి ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గంలో 36వేల మంది లబ్ధిదారులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.82కోట్ల విలువైన చెక్కులను అందించి ఆదుకున్నారన్నారు. 453 మందికి ఎల్‌వోసీలు అందజేశారని తెలిపారు. లక్షా 26వేల ఎకరాలకు సాగునీరందుతున్నదన్నారు. 90శాతం రహదారులు, మురుగుకాలువల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. సబ్‌స్టేషన్ల ఏర్పాటు, పల్లెప్రగతి లాంటి అభివృద్ధి పనులు ఎన్నో చేపట్టారని వివరించారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, నాయకులు శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల–గుండయ్య, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనుస్, అనంతుల విజయలక్ష్మి–లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి–మల్లేశం, తరాల కార్తీక్ తదితరులున్నారు.

### పెగడపల్లిలో ఇంటింటి ప్రచారం

పెగడపల్లి, అక్టోబర్ 28: మండల కేంద్రంతో పాటు వెంగళాయిపేటలో ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు అందజేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు మెరుగు శ్రీనివాస్, చిందం సులోచన–తిరుపతి, ఎంపీటీసీ బొమ్మెన జమున–స్వామి, ఉప సర్పంచ్ రచ్చ మధుకర్, మాజీ వైస్ ఎంపీపీ మాదారపు కరుణాకర్‌రావు, విండో, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గంధ్ర ప్రవీణ్‌రావు, చెట్ల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు సురభి భాస్కర్‌రావు, మండల యూత్ ఉపాధ్యక్షుడు గురిజల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఆత్మకూరి చందు, పార్టీ పట్టణాధ్యక్షుడు భోగ లక్ష్మీనారాయణ, నాయకులు సాగి సత్యనారాయణరావు, పిట్టల కరుణాకర్, దావుల దేవయ్య, గురిజల శేఖర్, కటుకం మల్లయ్య, అంగడి సంతోష్, కుంచె నరేందర్, తోట మల్లేశం, ఐతరవేని గంగాధర్, రాజుల లింగయ్య, నాంపల్లి దక్షిణామూర్తి, తడ్కమడ్ల శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మెన సుధాకర్, వార్డు సభ్యులు ఏడుమ్యాకల పద్మ, కొత్త జమున, గట్టు లక్ష్మి, జమున, గంగవ్వ తదితరులున్నారు.


ధర్మపురి: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## యూత్ కోఆర్డినేటర్‌గా కొప్పుల విజయ్

వెల్గటూర్, అక్టోబర్ 28 : బీఆర్‌ఎస్ మండల యూత్ కోఆర్డినేటర్‌గా మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన కొప్పుల విజయ్‌ను నియమిస్తూ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ పలువురు యువకులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

కొడిమ్యాల, అక్టోబర్ 28 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్ సూచించారు. శనివారం మండలంలోని పూడూర్ గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నేటి నుంచి గడప గడపకు వెళ్లి మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. చొప్పదండి ఎమ్మెల్యేగా తిరిగి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగారావు, బండ రవీందర్‌రెడ్డి, జేందర్ ఉన్నారు.

## లక్ష్మీనరసింహాలయంలో..

వెల్గటూర్, అక్టోబర్ 28 : కిషన్‌రావుపేటలో గల నాగపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు శనివారం పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ చేశారు. రాజక్కపల్లి గ్రామానికి చెందిన బొడకుంటి తిరుపతి దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, కోశాధికారి కుమ్మరి వెంకటేశ్, రాజక్కపల్లి సర్పంచ్ బొడకుంటి రమేశ్, వార్డు సభ్యుడు శ్రీనివాస్, భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

## 34 వసారి రక్తదానం

పెగడపల్లి, అక్టోబర్ 28: పెగడపల్లికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాలమహానాడు మండలాధ్యక్షుడు, డాక్టరేట్ అవార్డు గ్రహీత బత్తుల ప్రదీప్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ప్రదీప్ రక్త దానం చేశాడు. సేవా బావం కలిగిన ప్రదీప్ ఇప్పటి వరకు 34 సార్లు రక్త దానం చేయడం గొప్ప విషయమని మల్యాల సీఐ బిల్లా కోటేశ్వర్, పెగడపల్లి ఎస్ఐ సతీశ్ కొనియాడారు. అలాగే సుద్దపల్లికి చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీరాం కరుణాకర్, మండలానికి చెందిన పలువురు యువకులు రక్త దానం చేశారు.

## కాంగ్రెస్ గెలిస్తే అంధకారమే

మేడిపల్లి, అక్టోబర్ 28 : కాంగ్రెస్ గెలిస్తే రైతులు టార్చిలైట్ పట్టుకొని పొలాల వద్ద పండుకొనే పాత కాలం వస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి బోయినిపెల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన కథలాపూర్ మండలానికి వెళ్తుండగా భీమారం మండలం గోవిందారంలో కార్యకర్తలతో మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి చల్లెడను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, సర్పంచ్ గాజోజి చారి, ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్ దంపతులు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు నాంచారి రాజేందర్, బాలసాని రవిగౌడ్, గంధ్ర సురేందర్‌రావు, దురిశెట్టి లక్ష్మణ్‌కుమార్, శ్రీనివాస్ ఉన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయం

మేడిపల్లి, అక్టోబర్ 28 : అన్ని వర్గాల అభివృద్ధే కేసీఆర్ ధ్యేయమని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు పేర్కొన్నారు. వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా మేడిపల్లి మండల కేంద్రంతోపాటు కల్వకోట, వల్లంపల్లి, భీమారం మండలం కాచారంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేపట్టారు. కల్వకోట లో బీజేపీ, కాంగ్రెస్, సీపీఐకి చెందిన 20 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, సర్పంచులు వెల్మ సమత, నవీన్‌రెడ్డి దంపతులు, ఆదె హన్మక్క, చిట్యాల సురేశ్, ఎంపీటీసీలు నాయిని మమత, రవిగౌడ్ దంపతులు, ఆదె రాజన్న, మకిలి దాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి దంపతులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, డైరెక్టర్ గాజీపాషా, ఉపసర్పంచ్ బన్నా రాజేందర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆదె లక్ష్మీరాజం, దేశవేని కృష్ణ, జలంధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

మల్లాపూర్, అక్టోబర్ 28: వెంకట్రావుపేటలో వాల్మీకి ఆలయం వద్ద వాల్మీకి బోయ కుల సంఘాల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం చేశారు. ఇక్కడ సంఘం జిల్లా అధ్యక్షుడు మినుగు చంద్రశేఖర్, ఆశలు, వెంకట్, గణేశ్, అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.